క్లుప్తంగా

విధుల్లో చేరిన స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు



కారెంపూడి: మాచర్ల నియోజక వర్గంలో ఐదు మండలాల్లో స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్లు విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అనంతరం వారు శనివారం సాయంత్రం మాచర్ల వెళ్లి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసి తమకు ఉద్యోగాలు కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వ విప్ పీఆర్కేని ఘనంగా సన్మానించారు. సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్లుగా పని చేస్తున్న తమను గత ప్రభుత్వం తొలగించిందని ఆ తర్వాత నిరుద్యోగులుగా ఉన్న తమను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగాలిచ్చి ఆదుకున్నారని సీఎం సర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. కారెంపూడి మండల కో ఆర్డినేటర్ సుబ్బారావు, అలాగే బెంజిమెన్ (దుర్గి), బాలూనాయక్ (మాచర్ల), శ్రీనివాసరావు (వెల్దుర్తి), రామాంజనేయులు (రెంటచింతల) ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ



పిడుగురాళ్ల: పట్టణంలోని జెడ్పీహై స్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో శనివారం కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ జూన్ నెలలో శంకర్ కంటి హాస్పటల్ వారి సహకారంతో ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారందరికి శంకర్ కంటి హాస్పటల్ వారిచే కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆత్మకూరి గురవయ్య, సెక్రటరీ కొత్త రవి, డాక్టర్ పి. విష్ణుబాబు, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గడప వద్దకే పారదర్శకంగా సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో ఆరవ రోజు శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీఆర్కే నిర్వహించారు. యాదవుల బజారు, ఎస్సీ కాలనీ, మైనార్టీ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వారికి వివరించి కర పత్రాలు అందించారు. అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మీ అవసరాలను గమనించి మీ ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వివిధ రకాల పౌర సేవలను కూడా ప్రభుత్వం అందిస్తోందని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న మేలును గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని ఎమ్మెల్యే పీఆర్కే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించడంతో పాటు గ్రామంలో నాలుగు సీసీ రోడ్లు వేయించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే పీఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంక్షేమం అభివృద్ధి ఇలాగే కొనసాగేందుకు జగనన్నకు మద్దతుగా నిలవాలని ప్రజలకు ఎమ్మెల్యే పీఆర్కే విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ జవ్వాజీ నాగేంద్రం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీటీసీలు కొంగర ఇందిరాదేవి సుబ్రమణ్యం, గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, మాజీ సర్పంచ్‌లు ఉన్నం ఆదిశేషగిరిరావు, మాజీ సర్పంచ్ నర్సింగ నాగేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పలువురు టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నట్లు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రామచంద్రాపురం తండాకు చెందిన గిరిజనులు వైఎస్సార్ సీపీ నాయకుడు సబ్బసాని కోటిరెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురం తండాకు చెందిన మేరావత్ పకీరానాయక్, బాబు నాయక్, సీతానాయక్, ఇస్లావత్ మాంగునాయక్, సుభాష్‌నాయక్, హీమానాయక్, కసిన్యానాయక్, బాబునాయక్, రమావత్ మోతీలాల్ నాయక్, శిరిసినానాయక్, పూల్‌సింగ్, లస్కర్ నాయక్, నరసింహ నాయక్, మూడావత్ చిన మంత్రునాయక్, పడిత్యా స్వామినాయక్, లస్కర్ నాయక్, కరంటోత్ సోములు నాయక్, కేతావత్ సక్కునాయక్, బాణావత్ బాలునాయక్, మూడావత్ నరేంద్రనాయక్, రమావత్ రవినాయక్‌లు ప్రభుత్వ విప్ పిఆర్కే సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పిఆర్కే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు ఆయన మద్దతుదారులు టీడీపీని వీడి శనివారం రాత్రి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రభుత్వ విప్ పీఆర్కే ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, పార్టీ నాయకులు ఉన్నం గిరి, నర్సింగ నాగేశ్వరరావు, నేలపాటి నరసింహారావు,వీరయ్య, బెల్లంకొండ ముత్తయ్య, జవ్వాజి బాలరాజు, వెన్నపూసల బుల్లెబ్బాయ్, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, నాగెండ్ల నాగేశ్వరరావు, తోడేటి సుబ్బారావు, మామిడి అన్నారావు పాల్గొన్నారు.

ఉర్దూ డీఐని నియమించాలి

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా పరిధిలోని ఉర్దూ పాఠశాలల పర్యవేక్షణలో నెలకొన్న సందిగ్ధతను తొలగించేలా జిల్లా ఉర్దూ డీఐ నియామకం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ ప్రతినిధులు శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా పాఠశాలల ప్రాంతీయ విద్యా సంచాలకులకు వినతి పత్రం సమర్పించారు. గత కొంతకాలంగా పల్నాడు జిల్లాలోని ఉర్దూ పాఠశాలలను ఉర్దూ డీఐ హోదాలో నజ్మా ఖాటూన్ పర్యవేక్షిస్తున్నారనీ, ఇది అధికారికంగా, లేదా అనధికారంగానో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా పాఠశాలలను తనిఖీలు చేయవచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే విషయమై డీఈఓకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి



బాధితులకు న్యాయం జరగాలని నిరసన తెలుపుతున్న కార్మికులు

పిడుగురాళ్ల: మణిపూర్‌లో మహిళలను వివస్త్రాలను చేసి నగ్నంగా ఊరేగించి వారిపై సామూహిక అత్యాచారం చేసిన దుర్మాగులను కఠినంగా శిక్షించాలని ఎంసీపీఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణా డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని లెనిన్ నగర్ స్తూపం సెంటర్‌లో ఎంసీపీఐ, సీటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటన ప్రతి భారతీయుని హృదయాన్ని కలచివేసిందని, బీజేపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ, శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమైందన్నారు. విధ్వంసాలు రెచ్చగొడుతూ మహిళలపై దాడులు అత్యాచారాలు, బీజేపీ పాలనలో పెరుగుతున్నాయని మణిపూర్‌లో మహిళలపై దాడి చేసి అర్ధనగ్న ప్రదర్శన చేయడం యావత్తు సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. వెంటనే ఘటనలో నిందులను కఠినంగా శిక్షించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నారాయణ, మహిళా కార్మికులు రమణ, మాబి, హసీనా, మున్నీ, అరుణ, ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుకోవచ్చు

మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి

రెంటచింతల: సేంద్రీయ ఎరువులైన పచ్చిరొట్ట పంటలు పిల్లిపెసర, జీలుగ, జనుము పంటలను వేసి భూమిలో కలియదున్ని రైతులు భూసారాన్ని పెంచుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పలు రకాల పంటలను సాగుచేసే సమయంలో జీవన ఎరువుల వాడకం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని అవగాహన కల్పించాలన్నారు. సాగుచేస్తున్న పంటలకు జీవన ఎరువుల వినియోగం వల్ల 20 శాతం వరకు ఖర్చు తగ్గుతుందని రైతులకు వివరించాలని సూచించారు. రసాయన ఎరువులను అధికంగా వాడకం వల్ల భూమిలో ఉన్న సేంద్రీ కర్బణం తగ్గుతుందని, దీంతో పంటపొలంలో భూసాంద్రత గణనీయంగా తగ్గి పంటల దిగుబడి తగ్గిపోతుందని రైతులకు వివరించాలన్నారు. సాగుభూమిలో సూక్ష్మ పోషకాలైన మెగ్నీషయం, జింక్, ఇనుము, కాల్షియం లోపాలు ఉన్నా వాటిని పరిష్కరించు కోవడానికి మెగ్నీషయం సల్ఫేట్, జింక్ సల్ఫేట్ మూడు, నాలుగు సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపాలన్నారు. వ్యవసాయ, ఉద్యానశాక అధికారుల సూచనలతో పంటలను సాగుచేసుకోవాలని రైతులకు సూచించాలన్నారు. వివిధ రకాల తెగుళ్లు, పురుగుల బారీనుంచి తట్టుకునే వంగడాలు, పంటమార్పిడి, యాజమాన్యం పద్దతులను అమలుచేసినప్పుడే అధిక దిగుబడులను సాధించవచ్చుని రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యం

ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి



మాట్లాడుతున్న ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి, జెడ్పీ వైస్ చైర్మన్ శౌంటిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: వర్షాకాల సీజన్‌లో విష జ్వరాలతో పాటు పలు రకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లోని పారుశుద్ధ్య పనులకు అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలని ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అధ్యక్షతన వివిధ శాఖాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు పారుశుద్ధ్య నిర్వహణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ఇళ్ల మధ్య, అంతర్గత రహదారులకు ఇరువైపుల మురుగునీరు లేకుండా చూడాలని, సైడ్‌కాల్వలపై వారంవారం బ్లీచింగ్ చల్లేల చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు క్షేత్రస్థాయి లోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాల్లో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ శౌంటిరెడ్డి నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరైడ్డి, మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, పీఆర్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఈటీపీఆర్డీ రామ చంద్రరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, గృహనిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాస రావు, ఏపీఓ జయచంద్ర, ఏపీఎం ఎం.చినబాబు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీలు నాణ్యమైన నారును ఇవ్వకుంటే చర్యలు

యడ్లపాడు: రైతులకు నర్సరీ యజమానులు నాణ్యమైన నారును అందించాలని.. లేకుంటే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవంటూ చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఎస్.కిషోర్ హెచ్చరించారు. యడ్లపాడు మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామంలోని నర్సరీను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్‌వో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నర్సరీ యజమానులు తప్పనిసరిగా 2010 నర్సరీ చట్టం ప్రకారం లైసెన్సులను తీసుకోవాలన్నారు. అలాగే వారి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు మిరప పరమైన నారును నాణ్యమైన వాటిని అందించాలని షేడ్‌నట్ యజమానులకు ఆదేశించారు. అలాగే రైతులకు కూడా విత్తనాలు, నారు కొనుగోలు బిల్లుల్ని విధిగా తీసుకోవాలన్నారు. గ్రామ నర్సరీ నిర్వాహకులు, ఉద్యాన, వ్యవసాయ సహాయకులు బి.వినయ్‌కుమార్, ఝాన్సీ పాల్గొన్నారు.

25న వాహనాల వేలం

పిడుగురాళ్ల: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 25వ తేదీ వేలంపాట వేయడం జరుగుతుందని సీఐ పీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ వేలంపాట ఉదయం 10 గంటలకు ప్రారంభం కాబోతుందని, దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి

వెల్దుర్తి: రాష్ట్రంలో రైతులు బాగుండాలనే ఆలోచనతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా వ్యవస్థను తీసుకొచ్చారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శ్రీరాంపురంతండా ఆర్‌బికెని సందర్శించి రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల పంట నష్టపరిహారం, రైతులకు విత్తనాలు, ఎరువులు, రైతులకు పంటల పై అవగాహన కల్పించామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలను అందించేందుకు ఆర్‌బికెలను ఏర్పాటు చేసి అమలు చేస్తున్నారన్నారు. మట్టి నమూనాలను సేకరించుట. శాస్త్రవేత్తల సలహాలను రైతులకు నియోజక వర్గాలలో అగ్రిటెస్టింగ్, ల్యాబ్‌ల ఏర్పాటు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ ఏర్పాటు సీఎం జగన్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. రైతుల పట్ల సీఎం జగన్ ఎంతో ప్రేమతో ఉన్నారన్నారు. వీరి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేరంగుల ఏగయ్య, తోట బ్రహ్మం, ఎంపీటీసీ, వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ కె హనుమానాయక్, కె సైదులు నాయక్, అంజీనాయక్, విఎఎ కె శివానాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఓటు హక్కు కల్పిస్తాం

శావల్యాపురం: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని తహసీల్దారు షేక్ జాన్‌సైదులు వెల్లడించారు. ఓటర్ల సర్వే కార్యక్రమం వచ్చే నెల 21 వరకు ఇంటింటికీ బూత్ లెవల్ అధికారుల చేపడతారన్నారు.

విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉండాలి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న అధికారులు

దాచేపల్లి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కుని ఉన్నతమైన స్థానా ల్లో ఉండాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు. దాచేపల్లిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, కేసానుపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవీల్లో జగనన్న విద్యాకానుక ద్వారా పాఠ్యపుస్తకాలు, నోట్స్ పుస్తకాలు శనివారం అందజేశారు. విద్యార్థులు చదువుకునేందుకు పాఠశాలల్లో అన్ని వసతులను ప్రభుత్వం కల్పించిందని, నాడు-నేడు కార్యక్రమం ద్వారా వేలకోట్లతో ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దామని చైర్మన్ సుబ్బమ్మ సాంబయ్య చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ నాళం శ్రీనివాసరావు, షేక్ సైసావలి, వైస్ చైర్మన్ మీసాల అచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు ఎస్. రవికుమార్, సీహెచ్. ఏసురత్నం, నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, ఉల్లేరు హనుమంతరావు, ఐనాల శ్రీరాములు, కొత్వాల్ సైదా తదితరులు పాల్గొన్నారు.